



● గతేడాది అక్టోబర్‌లో ఆదిలాబాద్‌లోని ఓ రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న రాష్ట్ర ఫుడ్ టాస్క్ ఫోర్స్ టీం

కల్తీ తిండి.. ఆరోగ్యానికి గండి!

- కల్తీ ఆహారంతో ప్రాణాలకు ముప్పు
- హోటళ్లు, రెస్టారెంట్లపై అధికారుల పర్యవేక్షణ కరువు
- ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న నిర్వాహకులు
- కల్తీ ఫుడ్‌తో రోగాలను 'కొని'తెచ్చుకుంటున్న ప్రజలు
- జిల్లాలో ఆహార పదార్థాలపై కొరవడిన నియంత్రణ
- బయట భోజనానికి ఆసక్తి చూపుతున్న జనాలు



● ఇటీవల కొమురం చౌక్ సమీపంలో ఓ రెస్టారెంట్‌లో తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): నేటి ఆధునిక కాలంలో.. ఉరుకులు, పరుగుల జీవితాలతో ఎక్కువశాతం జనాలు ఇంటి భోజనం వదిలిపెట్టి బయటి భోజనానికి అలవాటు పడ్డారు. ఉదయం ఇంట్లో టిఫిన్ చేసి కార్యాలయాలు, ఇతర పనులకు వెళ్లే వారిలో ఎక్కువ శాతం మధ్యాహ్నం, రాత్రి బయట హోటళ్లలోనే భోజనం చేస్తుంటారు. అదేవిధంగా పుట్టినరోజు, పెళ్లి రోజు.. ఇలా ఏదైనా వేడుక అన్న బయట హోటళ్లు, రెస్టారెంట్‌లకు వెళ్లి కుటుంబంతో కలిసి భోజనం చేసేందుకు ఇష్టపడుతున్నారు. కానీ ఇలా బయట ఫుడ్ తినడం అంటే రోగాలను 'కొని'తెచ్చుకున్నట్లే అని నిపుణులు చెబుతున్నారు.

కనిపించేది అంతా కల్తీ మాయే!!

హోటళ్ల యజమానులు కస్టమర్లను ఆకర్షించేందుకు భోజనాల తయారీలో నోరూరించే మసాలాలు, రంగులను వాడుతున్నారు. ఘుమఘుమలాడే రుచుల వెనుక అసలు విషయాలు మాత్రం బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. హోటళ్లు, రెస్టారెంట్‌లు, దాబాలు, బేకరీలే కాకుండా ఆహార పదార్థాలు విక్రయించే అనేక దుకాణాల్లోనూ కల్తీ రాజ్యమేలుతోంది. తినే తిండి కల్తీ కాకుండా చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు పైపై తనిఖీలు చేస్తూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతన్నాయి.

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న హోటళ్లు

జిల్లాలో ప్రస్తుతం హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, వివిధ రకాల దాబాలు పుట్టగొడుగుళ్ల పుట్టుకొస్తున్నాయి. ఆదిలాబాద్ పట్టణంతో పాటు పట్టణ శివారు ప్రాంతాల్లో అత్యధికంగా హోటళ్లు, దాబాలు వెలుస్తున్నాయి. ఆదిలాబాద్ పట్టణంలోనే 20 రెస్టారెంట్లు, మరో వందకు పైగా వివిధ రకాల ఆహార పదార్థాలు, స్వీట్స్ దుకాణాలు ఉన్నాయి. ప్రజలు వీకెండ్స్, సెలవు రోజుల్లో రుచికరమైన ఆహార పదార్థాలకే ప్రాధాన్యత ఇస్తుండడం గమనార్హం. దీంతో వీటికి గిరాకీ అధికంగా ఉంటోంది. అదేవిధంగా గ్రామీణ మండల కేంద్రాల్లోనూ వందలాది హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు దర్శనమిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారాలు నిబంధనలు పాటించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

> **జిల్లాలో కల్తీ ఘటనల కేసుల వివరాలిలా..**
> 2023లో ఫుడ్ సేఫ్టీ అధికారులు చేపట్టిన తనిఖీలు 12 సార్లు
> 2024లో టాస్క్ ఫోర్స్ టీం చేపట్టిన తనిఖీలు నాలుగు సార్లు

అధికారుల పైపై తనిఖీలు

జిల్లాలో ఆహార భద్రత అధికారులు పైపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారి పర్యవేక్షణపై విమర్శలు ఉన్నాయి. ఫుడ్ సేఫ్టీ ఇన్స్‌పెక్టర్లు హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, స్ట్రీట్ ఫుడ్ విక్రయ దుకాణాల్లో నిత్యం ఒక ప్రాంతంలో తనిఖీ చేయాల్సి ఉంటుంది. కానీ ఎప్పుడో ఒకసారి.. ఫిర్యాదు అందితేనే అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆహార పదార్థాల్లో మలినాలు, రసాయనాలు, కృత్రిమ రంగులు కలిపారా? పనిచేసే ప్రదేశం శుభ్రంగా ఉందా? ఆహార పదార్థాలు నిల్వకు ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తున్నారు? వంట మాస్టర్లు కార్మికులు పరిశుభ్రత పాటిస్తున్నారా? ఆహారం తయారీలో వినియోగించే నూనెల నాణ్యతపై క్షుణ్ణంగా పరిశీలించాలి. కానీ ప్రస్తుతం జిల్లాలో పరిస్థితి ఇందుకు భిన్నంగా సాగుతోంది.

బయటపడ్డ ఘటనలు ఇవీ..

ఆదిలాబాద్ పట్టణంలోని పలు హోటళ్లల్లో కల్తీ ఆహారం ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. ఆదిలాబాద్ పట్టణంలో గత ఏడాది అక్టోబరులో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ కమిటీ ఒకేరోజు వివిధ హోటళ్లు, బేకరీలను తనిఖీ చేయగా.. నిషేధిత రంగులు, పాడైన మాంసాన్ని వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఆ తర్వాత మళ్లీ తనిఖీలే చేపట్టలేదు. తాజాగా కొమురంభీం చౌక్ సమీపంలోని ఓ రెస్టారెంట్‌లో ఓ మహిళ ఆర్డర్ చేసిన వెజ్ మంచూరియాలో దుర్గంధం వచ్చిందంటూ ఫిర్యాదు రాగా.. సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇలా చాలాచోట్ల జరుగుతున్నప్పటికీ.. అక్కడక్కడ మాత్రమే వెలుగులోకి వస్తున్న ఘటనలు చాలానే ఉన్నాయి.

నాసిరకం సరుకుల వాడకం

ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని హోటళ్ల నిర్వాహకులు నాసిరకం సరుకులు వాడుతూ కల్తీమయం చేస్తున్నారు. నిబంధనలు పాటించకుండా నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు చేస్తున్నారు. ప్రజారోగ్యంపై భద్రత కల్పించేందుకు హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలను నిత్యం తనిఖీ చేసేందుకు

(తదుపరి 6వ పేజీలో...)

అధికారుల నిర్లక్ష్యంతోనే కల్తీ ఫుడ్

: రవికాంత్ యాదవ్, ఆదిలాబాద్



ఆదిలాబాద్‌లో ఏ హోటల్‌లో చూసినా కల్తీ తిండి కనిపిస్తోంది. బయట హోటళ్లు, రెస్టారెంట్‌లలో తినాలంటేనే భయం వేస్తోంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు తూతూ మంత్రంగానే తనిఖీలు చేస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం లేదు. రోజుల తరబడి నిల్వ చేసిన పదార్థాలను రెస్టారెంట్లలో వచ్చే కస్టమర్లకు పెడుతున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు రోజు తనిఖీలు చేస్తేనే కల్తీ భోజనాన్ని అరికట్టవచ్చు.

నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

: శ్రీధర్, ఫుడ్ సేఫ్టీ ఇన్‌చార్జి అధికారి



హోటళ్లు, రెస్టారెంట్, స్వీట్ షాపుల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు స్వచ్ఛమైన పదార్థాలతో వినియోగించాలి. హోటళ్లు, రెస్టారెంట్ నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. తనిఖీలు చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ లేకపోవడంతో నమూనాలు సేకరించలేని పరిస్థితి ఉంది.



భోగ్ బండారా నిర్వహిస్తున్న శేఖర్ మహరాజ్

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

నేరడిగొండ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్వగ్రామంలో గల జగదాంబదేవి, సంత్ సేవాలాల్ మహరాజ్, రామారావు మహరాజ్ ఆలయ 5వ వార్షికోత్సవాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా బంజారా ధర్మ గురు దేవి భక్త శేఖర్ మహరాజ్ గారిచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రాజురా గ్రామమంతా ఆలయం వద్దకు చేరి ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ జగదాంబ దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని కోరుకున్నామన్నారు. బంజారా గ్రామాలలో ఆలయాలు నిర్మించి ప్రతి నిత్యం పూజించడం వలన గ్రామాలలో సుఖశాంతులు నెలకొంటాయని శేఖర్ మహరాజ్ అన్నారు. ఇందులో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీనియర్ సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు అఖిల



నేరడిగొండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మినీ స్టేడియంలో 11వ సీనియర్ సాఫ్ట్‌బాల్ మహిళా, పురుషుల ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 2 నుంచి 3 వరకు జరిగిన పోటీలో జిల్లా తరపున ఆడి బెస్ట్ ఆల్ రౌండర్‌లో ప్రశంసలు ఇండియా జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు చేతుల మీదుగా అందుకుని మహారాష్ట్రలోని అమరావతి నగరంలో ఈనెల 22న నుంచి 26 వరకు జరిగే 46వ సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీలో ఒరగంటి అఖిల రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు జాదవ్ అనిల్, ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ తెలిపారు. జిల్లా అసోసియేషన్ సభ్యులు గోడం జ్యోతిరామ్, అఖిల్ వీడీ, నాగరాజు, శ్యామ్, మోహన్, తిరుపతి, గౌతమ్‌లు అభినందించారు.

మహిళా సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సిమెంటు ఇటుకల తయారీపై ఆసక్తి ఉన్న మహిళా సంఘాల వారు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎం మాధవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటుకల తయారీ కోసం 18 లక్షల రూపాయల రుణం అందిస్తామని, అయితే మహిళా సంఘాల వారు బ్యాంకుల్లో ఎలాంటి అప్పు ఉండరాదని, మండలానికి మూడు యూనిట్లు మంజూరయ్యాయని ఏపీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు.

'బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి'

ఉట్నూర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎంఎల్‌సీ ఓటర్లను కలిసి విస్తృతంగా ప్రచారం చేసి బీజేపీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డి, దొడ్డి కొమురయ్యలకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, కోలిపాక రాజశేఖర్, బింగి వెంకటేష్, సాదగే రాజేశ్వర్, కూటికల ఆశన్న, కందుకూరి రమేష్, కొండేరి శివాజి, బనోత్ జితేందర్, దేశినేని సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భారీ కాన్వాయ్‌తో సీఎం సభకు తరలివెళ్లిన ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచార సభకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, పట్టభద్రులు, కార్యకర్తలతో కలిసి సభకు భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లారు. ఇందులో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ, దస్తూరాబాద్, ఖానాపూర్, పెంబ్లి, కడెం, జన్నారం నుంచి భారీగా పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

● బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్: మండలంలోని లక్కేటిపేట గ్రామానికి చెందిన ఉప్పు నర్సయ్య ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యి సర్వం కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఆదివారం లక్కేటిపేట గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పు నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. తనవంతుగా రూ.10వేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను అందించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

● సేవాలాల్ జీవిత చరిత్ర ఆచరణీయం : కలెక్టర్ ● రాంలీలా మైదానంలో అధికారికంగా వేడుకలు ● పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేస్తున్న కలెక్టర్, నాయకులు



లంబాడాల వేషధారణలో నృత్యం చేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సేవాలాల్ జీవిత చరిత్ర ప్రతిఒక్కరికీ ఆచరణీయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తాతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేశారు. అంతకుముందుకు లంబాడి సంస్కృతీ ప్రకారం భోగ్ బండారా నిర్వహించారు. కాగా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తు రావడం ఆకట్టుకుంది. కాగా వారితో కలిసి ఐటీడీఏ పీవో, కలెక్టర్ సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతీ మనిషి సమానమని, ఏళ్ల క్రితమే సంత్ సేవాలాల్ తెలిపారన్నారు. సేవా గుణంతో అందరినీ అక్కున చేరుకున్న మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అని కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు.

● బంజార సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీ

బంజారాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో బంజారా సమాజం స్వయం కృషితో రాణిస్తుండడం ప్రశంసనీయమని అన్నారు. సోమవారం రాంలీలా మైదానంలో నిర్వహించి సేవాలాల్ జయంతి వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, ఆల్ ఇండియా బంజార సేవ సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలవత్‌తో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల కష్టపడే తత్వం వంటి అంశాలను సంత్ సేవాలాల్ మహరాజ్ నుంచి స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. కార్యక్రమంలో బంజారా సేవ సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్‌సింగ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ భీంరావ్, గజానంద్, పవన్‌నాయ క్, జాదవ్ బలిరాం, అదే మనజీ, శివలాల్ నాయక్, సురేష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా



పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్



ఐటీడీఏ ఆవరణలో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో పోరు గర్జన సభ కరపత్రాల విడుదల

ఉట్నూర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కమిటీ తుడుందెబ్బ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం, ఆదివాసీ మహిళా పోరు గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గోడం గణేష్, పెందూరు దాదిరావు మాట్లాడుతూ వచ్చేనెల 8న మావల మండలంలోని కొమురంభీం కాలనీలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం, పోరు గర్జన సభను ఆదివాసీ మహిళా సంఘం, తుడుందెబ్బ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆకాశంలో సగం.. భూమిలో సగం.. పోరాటంలో సగం ప్రపంచంలో సగభాగమైన స్త్రీభూమి భుక్తి విముక్తితో పాటు స్త్రీల సమస్యలు సామాజిక సమస్యలు ముడిపడి ఉన్నాయన్నారు. దోపిడీ దౌర్జన్యం మోసాలు మూలాలను గుర్తించకుండా స్త్రీ విముక్తి కాజాలదన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం జరిగే పోరాటాలలో భాగస్వాములవుతూ.. ప్రాణత్యాగం చేసిన రాణి దుర్గావతి, సమక్క సారలమ్మ, సావిత్రిబాయిపూలే, రంగవల్లి పద్మక్క, బెల్లిలలిత, కండేలా మల్లక్క, వెట్టి ఇద్రుబాయి ప్రాణత్యాగాలను గుర్తించి మహిళ లోకం మేలుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో గోడం గణేష్, కుడిమెత తిరుపతి, వెట్టి మనోజ్, ఉయిక ఇందిరా, సోయం లలిత, ఆడ హనుమంతరావు, పెందూరు త్రిమూర్తి, దుర్వ జుగదిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి : జీఎం

మావల, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ ఇండస్ట్రీ సెంటర్ పద్మ భూషణ్ రాజు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి వైకుంఠ ట్రస్టు కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతపై ముఖ్యమైన అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సాయి వైకుంఠ ట్రస్ట్ సభ్యులు, మగ్గం టైలరింగ్ వర్క్ నేర్చుకునే సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి

● సుందర్‌నగర్‌లో పర్యటించిన జడ్పీ సీఈవో

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుందర్‌నగర్‌లో మౌలిక సమస్యలను పరిష్కరించుటకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సుందర్‌నగర్‌ను సందర్శించి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుందర్‌గర్‌వాసులతో మాట్లాడుతూ 2006లో ఏమాయికుంట శివారులోని సర్వేనెంబర్ 248లో 4.20 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. సుందర్‌నగర్‌ను ఇప్పటి వరకు ఏమాయికుంట పంచాయితీ పరిధిలో నమోదు చేయలేదని, దీంతో ఈ గ్రామానికి మౌలిక వసతులను ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయలేకపోయామని వారితో అన్నారు. ప్రభుత్వ పరంగా ఇంటింటి సర్వే జరిగిందా? లేదా? అని వారిని అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డులు ఉన్నాయా? లేదా? అని పూర్తి వివరాలను సేకరించారు. సుందర్‌నగర్‌తో పాటు ఇంద్రవెల్లి పంచాయితీ పరిధిలోకి వచ్చే భగత్ సింగ్‌నగర్ వాసుల సమస్యలను సైతం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కె.భాస్కర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఇంద్రవెల్లి పంచాయితీ కార్యనిర్వాహక అధికారి సంజీవ్‌రావులతో పాటు రెవెన్యూ పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

● ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణం పనులను పరిశీలిస్తూ..





గ్రామస్థులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి

● ఇందిరమ్మ ఇంటి నమూనా పరిశీలన

ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించే ఇందిరమ్మ ఇంటి నమూనా ఇంటి నిర్మాణ పనులను జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి ఈ సందర్భంగా పరిశీలించారు. సోమవారం సుందర్ నగర్‌ను సందర్శించిన అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఇందిరమ్మ ఇంటి నమూనా ఇంటి నిర్మాణం పనులను పరిశీలిం చి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312
అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451



తాంసిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

తాంసి ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై ఐటీడీఏ పీవో ఆగ్రహం

తాంసి, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మండలం కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ కుష్బుగుప్త సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి భోజనం తయారు చేయాలని ఆన్నారు. పాఠశాలలో పనిచేసే సిబ్బంది సకాలంలో రావడం లేదన్న విషయాన్ని తెలుసుకున్న ఆమె సీరియస్ అయ్యారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో లేకపోవడం పట్ల కూడా పీవో అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని, అందుకు బాగా చదువుకోవాలని, ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు.

బరాబర్ ఇల్లు కట్టుకుంటా : మాజీ ఎంపీ

తలమడుగు, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): 'సొంత ఇల్లు లేనప్పుడు ఇల్లు కట్టుకోవడం తప్ప.. బరాబర్ ఇల్లు కట్టుకుంటాను.. నువ్వు చస్తే నీకు కూడా గోరి కట్టిస్తాను. పాస్ పోర్టు విషయంలో కోర్టు నిర్దోషిగా తీర్పు ఇచ్చిందని మరోసారి పాస్ పోర్టు విషయం ఎత్తితే చర్యలు తప్పవు' అని ఎంపీ నగేష్ పై మాజీ ఎంపీ సోయం బాపురావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలోని సాయిలింగి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీ సోయం మాట్లాడుతూ కేంద్రంలో 10ఏళ్ల బీజేపీ, రాష్ట్రంలో 10ఏళ్ల బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ. ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జిల్లాకు చేసింది ఏమీ లేదన్నారు. అదేవిధంగా ఎంపీ నగేష్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. పాస్‌పోర్టు విషయంలో కోర్టు నిర్దోషిగా తీర్పు ఇచ్చినప్పటికీ వాటిపై మాట్లాడడం సమంజసం కాదన్నారు. మరోసారి మాట్లాడితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీ నిధులతో ఇల్లు కట్టారని ఆరోపించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రభుత్వ నిధులకు ఎంపీ రికార్డులు ఉంటాయని నగేష్‌కు తెలియదా? అన్నారు. నగేష్‌కు పదవులు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోరు అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలు కల్పించారన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు. అనంతరం పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇందులో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ గోకగణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మిరాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ బాపన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

భీంపూర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని అంతర్గంకు చెందిన షీలా అనిల్ అనే రైతుకి చెందిన ఎద్దు సోమవారం సాయంత్రం మేత మేపుతున్న సమయంలో పెన్‌గంగా ఒడ్డున ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తగిలి ఎద్దు మృతి చెందింది. ఎద్దు విలువ సుమారుగా లక్షా ఇరవై వేలు ఉంటుందని రైతు తెలిపారు. తనకు న్యాయం చేయాలని రైతు కుటుంబం ప్రభుత్వాన్ని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయండి

● ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

బోథ్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీజేపీ తరపున బరిలోకి దిగిన అంజిరెడ్డిని గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీ జి.నగేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ పని చేస్తోందని, అయితే ఈ విషయాన్ని ఓటర్లకు వివరించాలని సూచించారు. అంతేగాక ఈ విష యంలో ఓటర్లను మరింత చైతన్యం చేయాలని కోరారు. కొంతమంది కార్య కర్తలు ఓటర్లు డబ్బులు ఆశిస్తున్నారని, ఎంపీ దృష్టికి తీసుకు వచ్చినట్లు సమాచారం లేదని ఓటర్లకు చెప్పాలని సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, పార్టీ మండల కన్వీనర్ బి.రవీందర్, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: బీజేపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శివాలయ కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యల



బోథ్‌లో మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేష్

పరిష్కారం బీజేపీతోనే సాధ్యమన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యాలని అన్నారు. బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. నిరుద్యోగులు ఉద్యోగుల పట్ల బీజేపీ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. ఇందులో బీజేపీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శివపార్వతుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న జంటలు, భక్తులు

కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

బోథ్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పురాతన శివాలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలశ పూజతో పాటు హోమ గుండాన్ని నిర్వహించి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శివరాత్రికి ముందు ముస్తాబైన ఈ ఆలయానికి శివరాత్రి రోజున మరింత ప్రాముఖ్యత ఉంటుందని ఆలయ కమిటీ వారు పేర్కొనారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరిపించడం జరుగుతుందన్నారు.

'ఆర్థిక అభివృద్ధికి నాబార్డు సహాయం'

బోథ్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల వారు నాబార్డు ఇచ్చిన రుణంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని టీజీవీ బోర్డు బ్యాంక్ మేనేజర్ నాగ పణీంద్ర ఐకేపీ ఏపీఎం మాధవ్ పేర్కొన్నారు. సోమవారం మహిళా సంఘాల సభ్యులకు గ్రూప్ అధ్యక్షులకు ఆర్థిక అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ తోడిశెట్టి ప్రమీల, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంచిర్యాలకు విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు కలిశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం గురించి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై మాట్లాడారు. కంది శ్రీనివాస రెడ్డి తన మొబైల్‌లో తయారు చేసిన రిప్రంజంటేషన్‌ను చూసి సీఎం అభినందించారు. అనంతరం సీఎం బహిరంగ సభలో కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడారు.

రోడ్డు సమస్య తీర్చకపోతే ఎమ్మెల్సీ ఎన్నికలో పాల్గొనం : జేఏసీ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను తీర్చకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయమని భీంపూర్ మండల గ్రాడ్యుయేట్ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ కమిటీ సభ్యులు నరేష్ రెడ్డి మాట్లాడారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న మా ప్రాంత రోడ్డు సమస్యను ఎదుర్కొటూనే ఉందన్నారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా, పట్టించుకునే నాథుడే కారవయ్యారన్నారు. ప్రతీ ఎన్నికల్లో పార్టీల నాయకులు వాగ్దానాలు చేస్తూ ఓట్లు దండుకుంటున్నారన్నారు. రోడ్డు సమస్య తీర్చడం ప్రభుత్వంతో కాకుంటే మా మండలాన్ని పక్కనే ఉన్న మహారాష్ట్రలో కలపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో దశలవారీగా రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. మా గ్రామాల్లో ఏ నాయకున్ని, అధికాలను తిరిగనివ్వమని, మాకు మేమే స్వయం పాలన చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇందులో బొంత నితిన్, శైలందర్ యాదవ్, నితిన్ యాదవ్, లతీఫ్, శ్రీనివాస్ యాదవ్, ఆయా గ్రామాల గ్రాడ్యుయేట్‌లు పాల్గొన్నారు.

'రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి లేదు'

జైనథ్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): దేశంలో ఉద్యమం ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బూటకపు హామీల ద్వారా అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలపై చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం మండలంలోని దీపాయిగూడ గ్రామంలో రైతులు పండిస్తున్న కంది పంటను నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో మాజీ ఎంపీపీ ఎం.గోవర్ధన్, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు ఎస్ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ బొల్లి గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

● క్రీడలతో మానసిక శారీరక ధృడత్వం

జైనథ్: జిల్లాలోని ఆయా గ్రామాలలో గల యువకులు విద్యార్థులు క్రీడలతో మానసిక శారీరక ధృడత్వం పెరుగుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం మండలలోని దీపాయిగూడ గ్రామంలో ఆయన తల్లిదండ్రులైన జోగు ఆశన్న, భోజమ్మ జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీలను నాయకులతో కలిసి ప్రారంభించారు. ఇందులో ఎం.గోవర్ధన్, ఎస్.లింగారెడ్డి, బొల్లి గంగన్న, మాజీ ఉప సర్పంచ్ లోక కృష్ణారెడ్డి, పండ్ల శ్రీను, చుక్కబొట్ల కేశవ్, అల్లకొండ అశోక్, తదితరులున్నారు.

కల్తీ తిండి.. ఆరోగ్యానికి గండి!

(5వ పేజీ తరువాయి...)

ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసినా.. అనుకున్న స్థాయిలో పర్యవేక్షణ ఉండడం లేదు. హోటళ్ల యజమానులతో కుమ్మక్కై అడపాదడప తనిఖీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వినియోగించిన నూనెను పదేపదే వాడడం, కుళ్లిపోయిన కూరగాయలు, నాసిరకమైన సామగ్రితో వంటలు చేస్తున్నా.. పట్టించుకునే వారు కరువయ్యారు. పెద్దపాత్రలో బజ్జీలు, సమోసాలు కాల్చిన నూనెను ఇతర వంటలకు వాడుతున్నారు. మిగిలిన నూనెను సైతం వదలకుండా వినియోగిస్తున్నారు. వంట చేసే ప్రదేశాల్లో పారిశుధ్య నిర్వాహకులు దారి తప్పుతోంది. బేకరీల్లో అందంగా కనిపించే పదార్థాలు కొన్ని వారాల పాటు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచుతూ విక్రయిస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అమాయకులకు వీటిని అంటగడుతున్నారు.

ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారే దిక్కు

జిల్లాకేంద్రంలోని ఆహార తనిఖీ అధికారిగా ఇన్‌చార్జితోనే నెట్టుకొస్తున్నారు. జోనల్ స్థాయిలో ఉన్న అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లాలోని వైద్య శాఖలో పని చేస్తున్న ఎన్‌సీడీ కార్యక్రమ అధికారికి సేఫ్టీ అధికారిగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి నెట్టుకొస్తున్నారు. దీంతో ఆయనకు ఆహార తనిఖీలు చేయడం భారంగా మారింది.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

గుడిహత్నూర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన సంఘటన గుడిహత్నూర్ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బెక్కం రాకేష్(29) అనే యువకుడు గత నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం గ్రామానికి చెందిన వారు అటుగా వెళ్తున్నారు. దుర్వాసన రావడంతో అక్కడికి వెళ్లి చూడగా ఓ మొక్కజొన్న చేనులో అనుమానాస్పదస్థితిలో మృతదేహం కనబడడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై మహేందర్, పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడా? ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందాడా? అనే కోణంలో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చైన్ స్నాచర్ అరెస్టు.. రిమాండ్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. ఇటీవల తాటిగూడ సమీపంలోని ప్రైవేట్ పాఠశాలకు వెళ్లి కొడుకుకి భోజనం తినిపించి పాఠశాల బయటికి వస్తున్న క్రమంలో పాఠశాల గేట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారం పుస్తెల తాడును లాక్కొని పారిపోయాడు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా, సోమవారం మధ్యాహ్నం నెహ్రూ చౌక్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో చైన్స్ స్నాచింగ్ చేసిన వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. విచారణ చేపట్టిన పోలీసులు.. ఇంద్రానగర్‌కు చెందిన ఇల్లవర్ రమేష్ చైన్ సాచింగ్ చేసిన దొంగతనం ఒప్పుకున్నాడు. దీంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఎస్టీ బాలుర వసతి గృహంలో వాగ్వాదం

బోథ్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర ఇంటర్మీడియట్ విద్యార్థుల హాస్టల్‌లో ఆదివారం రాత్రి 9:30 ప్రాంతంలో విద్యార్థులు, అందులో పనిచేస్తున్న ఉద్యోగి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని శాంతింపజేశారు. వివరాలిలా ఉన్నాయి.. గత మూడు రోజుల నుంచి హాస్టల్లో రాత్రిపూట పడుకునేందుకు బయటి వ్యక్తులకు అనుమతులు ఇస్తున్నారని, దీంతో తమ సెల్‌ఫోన్లు చోరీకి గురవుతున్నాయంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని శాంతింప చేశారు. కాగా ఈ విషయమై హాస్టల్ వార్డెన్ వివరణ కోరగా తాను హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినా అతన్ని ఇక్కడి నుంచి తొలగించడం లేదన్నారు. అయితే విద్యార్థులు మాత్రం హాస్టల్ నిర్వహనపై సదరు హాస్టల్ వార్డెన్‌కు ఎలాంటి శ్రద్ధ లేదని, తమను పట్టించుకోవడం లేదంటూ వాపోయారు.

ముమ్మరంగా బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



భైంసాలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ ప్రతినిధుల బృందం

భైంసా, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో సోమవారం బీజేపీ పట్టణ కమిటీ ప్రతినిధుల బృందం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించింది. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బండారీ దిలీప్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కో కన్వీనర్ కాసరేళ్ల ప్రవీణ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అనిల్ , ఓబీసీ మోర్చా పట్టణ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్, ప్రతినిధి సాహేబ్‌రావ్, రాకేష్‌ల నేతృత్వంలో పార్టీ శ్రేణులు ప్రచారాన్ని చేపట్టాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కొరుతూ పట్టభద్రులు,ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఏపీ నగర్, శాస్త్రీనగర్, సుభాష్‌నగర్, పిప్రి కాలనీ, సంతోష్ మాత మందిర్ ఏరియా తదితర ప్రాంతాల్లోని పట్టభద్రులు,ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. అక్కడి నుంచి ఓటర్ లిస్టు జాబితా ఆధారంగా పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో కలియతిరిగి పట్టభద్రులను కలుస్తూ ప్రచారాన్ని రాత్రి వరకు అవిశ్రాంతంగా కొనసాగించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డిని గెలిపించండి



రాచాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ బలపరిచిన అంజిరెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ నాయకులు అడ్వాల రమేష్, సురకంటి ముత్యంరెడ్డిలు సోమవారం కోరారు. మండలంలోని రాచాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్లచిన్నయ్య, నాయకులు బన్నె బోయిన పోశెట్టి, తదితరులు ఉన్నారు.

ఆటపాటలతో అలరించిన కేటీఎస్ విద్యార్థులు

ఖానాపూర్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో 10వ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు వక్తలు మాట్లాడుతూ... భవిష్యత్తులో రాణించేందుకు విద్యార్థులు పాటించాల్సిన క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల లాంటి మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గాండ్ల శ్రీనివాస్, కీర్తి, ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

భైంసా రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వాలేగాం గ్రామంలో సోమవారం నర్సరీలను ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో మొక్కలను ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న టీఎన్జీవో రాష్ట్ర నాయకుడు

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీష్ కోరారు. సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా ఉన్నారని, మార్చి నెలలో సమావేశం ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాయకులు శ్రీనివాస్‌రావు, ముజీబ్, లక్ష్మణ్, వి.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 29, 30, 40 వార్డుల్లో మాజీ చైర్మన్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు చిన్ను, మెంగా పోశెట్టి, అయ్యన్నగారి పోశెట్టి పాల్గొన్నారు.

నర్సాపూర్(జి) మండల కేంద్రంలో..

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఓటర్ల ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికతో పట్టభద్రుల సంక్షేమమే ధ్యేయంగా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రధాన ఎజెండాతో ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంగ్లారపు మల్లేష్, ఉమామహేశ్వర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

పెండ్‌పెల్లి గ్రామంలో..

భైంసా రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెండ్‌పెల్లి గ్రామంలో ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భైంసా మండల మాజీ జడ్పీటీసీ సూర్యంరెడ్డి కోరారు. కార్యక్రమంలో భైంసా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లక్ష్మణచాంద మండల పార్టీ అధ్యక్షుడి ప్రచారం



వద్యాల్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

● నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం



తానూర్ సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ్‌రావు పాటిల్

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డినే గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్ సోమవారం కోరారు. కనకాపూర్, వడ్యాల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పక్షపాతి అని ఎల్లవేళలా ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆలోచించే పార్టీ అని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 317 ఆర్టికల్ తెచ్చి ఉద్యోగులను సమస్యలకు గురిచేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 56,000 ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. నిరుద్యోగులు, టీచర్లు, పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ మేకల రాజేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, పోతారెడ్డి, కనకాపూర్ గ్రామ అధ్యక్షులు నైనం రాకేష్, రఘు యాదవ్, మట్టేరి సీన్, చంద్రకాంత్, బాలరాజు, ప్రశాంత్, వినోద్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

తానూర్ , ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లోని వివేకానంద పాఠశాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ భోస్లే నారాయణ్ పాటిల్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు కాగానే 50వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రాడ్యుయేట్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చెంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, భోజరాంపటేల్, కోఆప్షన్ గోవింద్ తదితరులున్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : సీపీఐ

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ పిలుపునిచ్చింది. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు డి. నూతన్‌కుమార్, తొడసం శంభు, డాకూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

దుకాణదారులు అన్ని రకాల ప్రతాలను కలిగి ఉండాలి

కుంటాల , ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో కిరాణ షాపు యజమానులు, వ్యాపారస్థులు అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని డీఎల్‌పీవో సుదర్శన్ అన్నారు. సోమవారం మండల కేంద్రం కుంటాలలో పలు వ్యాపార సంస్థలకు సంబంధించిన లైసెన్సులను ఆయన పరిశీలించారు. వ్యాపారస్థులు ఎప్పటికప్పుడు తగిన రుసుములు చెల్లించి రినివల్ చేసుకోవాలన్నారు. ఈయన వెంట ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, పంచాయతీ సెక్రటరీ రాజబాబు తదితరులున్నారు.



కుంటాలలో కిరాణాషాపు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

మొక్కజొన్నను ధ్వంసం చేసిన అడవి పందులు



అడవి పందుల దాడిలో ధ్వంసం అయిన మొక్కజొన్న

కుంటాల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓలా గ్రామానికి చెందిన మల్లేష్ సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను ఆదివారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. తనకున్న రెండెకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేయగా అర ఎకరా మొక్కజొన్నను అడవి పందులు ధ్వంసం చేశాయని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

ఉత్తమ మార్కులతో ఉజ్వల భవిష్యత్తు




కుభీర్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడుకోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తమ లక్ష్యసాధనకు కష్టపడాలని, ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు విజయ్‌కుమార్, సంపత్, రమేష్, హన్మంత్‌రావు, శేఖర్, శివరాజ్, నర్సయ్య, శ్రీనివాస్ రావు, మాదవి, లింగన్న, మహేష్, గజేందర్, కళాశాల భూదాత లింగన్న తదితరులు పాల్గొన్నారు.


అంబరాన్నంటిన ఫేర్ వెల్ డే సంబరాలు

ముథోల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ అధ్యక్షతనలో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... క్రమశిక్షణ, నిబద్ధత, నిరంతర సాధన అలవర్చుకుంటే చదువు అయిన, వ్యాపారం అయిన మరే ఇతర రంగాల్లో అయిన ఆకాశమంత ఎత్తులో ఉంటామని పలు ఉదాహరణలతో వివరించారు. ఇంటర్ తరువాత ఉండే కోర్సుల ద్వారా మన భవిష్యత్ కెరీర్ ఆధారపడి ఉంటుందని, లక్ష్యం కోసం కష్టపడాలని సూచించారు. పరీక్షలను ఒత్తిడి లేకుండా ఎలా ఎదుర్కోవాలో వివరించారు. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, పద్మ, గంగాధర్, గోపాల్, మెరాజ్ హైమద్, రెహమాన్, అనిల్, కే. శ్రీనివాస్, గణేష్, ప్రశాంత్, నారాయణ, స్వరూప, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఫ్రెషర్స్‌డే హంగామా

కుంటాల , ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే హంగామ పలువురిని ఆకట్టుకుంది. సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ఆట పాటలతో హంగామ చేశారు.


సిరిచెల్మ మల్లికార్జున ఆలయం



ఆలయంలో ఉన్న భౌద్ధ విగ్రహం

హరహర మహాదేవ.. శంభోశంకర

● చెరువు మధ్యలో వెలిసిన మల్లన్న దేవాలయం ● మహా శివరాత్రికి ముస్తాబైన మల్లన్న ఆలయం

ఇచ్చోడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రతీ యేటా వచ్చే 12 మాస శివరాత్రులలో మాఘ బహుళ చతుర్థశి పరమ శివునికి ప్రీతి పాత్రమైనదిగా, శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి విశేషమైనదని విశ్వసిస్తారు. శివుడు జ్యోతి స్ఫటిక లింగాకారంలో శివరాత్రి అర్ధరాత్రి ఉద్భవించినట్లుగా పూరణాలు చెబుతున్నాయి. భక్తులు ఉప వాసదీక్షతో ప్రత్యేక పూజలు అర్చనలు, జాగరణలు చేయడం నేటి శివరాత్రి ప్రత్యేకత. బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా సిరిచెల్మ మల్లికార్జున ఆలయ ప్రత్యేకతపై కథనం..

పురాతన కట్టడం..

ఎంతో విలువైన శిల్ప సంపదకు నిలయం సిరిచెల్మ మల్లికార్జున స్వామి చారిత్రక ఆలయం. ఇచ్చోడ మండలం సిరిచెల్మ గ్రామంలోని విశాలమైన చెరువు మధ్యలో అందమైన మల్లికార్జున స్వామి (శివాలయం) ఉంటుంది. శతాబ్దాల కింద ఇక్కడ పరమ శివుడు లింగరూపంలో వెలిశాడని స్థానికుల నమ్మకం.. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ చారిత్రాక ఆలయానికి ఎంతో పవిత్రత ఉందని భక్తుల విశ్వాసం. చాలా మహిమ గల మల్లన్న అని భక్తులు మొక్కులు తీర్చు కుంటారు.

కోర్కెలు తీర్చే కొంగుబంగారం.. సిరిచెల్మ మల్లన్న

సిరిచెల్మ మల్లికార్జునస్వామిను కోర్కెలు తిర్చే కొంగుబంగారంగా భక్తులు పూజిస్తారు. ఆ ఆలయంలోకి వెళ్లగానే అపురూప శిల్పాలు, కళావైభవం మనసు దోచుకుంటాయి. స్వయంగా మల్లికార్జున స్వామి నెత్తిన తట్టనెత్తుకొని చెరువు నిర్మించి చెరువు మధ్యలో స్వయంభువుగా వెళిశారని భక్తుల విశ్వాసం. సిరిచెల్మ గ్రామంలో 11వ శతాబ్దంలో రాజరాజనరేంద్రుని కాలంలో నిర్మించినట్లు గ్రామపెద్దలు చెబుతారు.

ఆలయ విశిష్టతలు

మల్లన్న ఆలయంలో లింగం మందు రెండు నందులు ఉంటాయి. మాఘమాసంలో ఏడు గదులను దాటి సూర్య కిరణాలు లింగంపై పడుతాయి. ఆలయంలో వీరభద్రుడు కొలువుదీరడంతో అగ్ని గుండాలు నిర్వహిస్తారు. వీటితో పాటు ఆలయంలో జైన, బౌద్ధ, వేంకటేశ్వర స్వామి, అంజనేయస్వామి, శనిదేవుని విగ్రహాలు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. సూదుర ప్రాంతాల నుంచి బౌద్ధులు వచ్చి పూజలు చేస్తారని అర్చకులు చేబుతున్నారు.

భక్తులు ఆలయానికి వెళ్లే దారి ఇలా..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ప్రచీన ప్రముఖ పుణ్యక్షేత్రంగా కొలువబడే సిరిచెల్మ మల్లన్న ఆలయానికి ఇచ్చోడ మండల కేంద్రం నుంచి 16 కిలోమీటర్ల దూరంలో సిరిచెల్మ గ్రామం ఉంటుంది. సిరిచెల్మ గ్రామానికి చెరుకోగానే పెద్ద చెరువు కనిపిస్తుంది. చెరువు మద్యలో మల్లన్న కొలువై ఉంటాడు. ఇచ్చోడ నుంచి బస్సులు, జీపులు, ఆటోలలో కూడా వెళ్లవచ్చు. దర్శనానికి కటుంబ సమేతంగా వచ్చిన శివభక్తులు తెప్పల సహాయంతో ఆలయానికి చేరుకుంటున్న భక్తులు నూతన అనుభూతిని పొందామని సంతోషం వ్యక్తం చేశారు.



తలమడుగు మండలంలోని ఝురి రాజరాజేశ్వర శివాలయం
శివ పార్వతుల విగ్రహాలు

భక్తుల కొంగు బంగారం..

ఝరి రాజరాజేశ్వర శివాలయం

● దశాబ్దాల చరిత్ర కలిగిన మహా శివాలయం
● శివరాత్రికి ముస్తాబు

తలమడుగు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఝురి గ్రామంలో గల అతి పురాతనమ్మైన దశాబ్దాల చరిత్ర గల భక్తుల కొంగుబంగారం ఝురి రాజరాజేశ్వర శివాలయం. మహాశివరాత్రి పండుగకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ ఝురి గ్రామంలో గల రాజరాజేశ్వర శివాలయం వేములవాడలో ఆలయం నిర్మించిన సమయంలో ఇక్కడ ఆలయం నిర్మాణం జరిగిందని పూర్వికులు తెలిపారన్నారు. అదేవిధంగా శివాలయం ముందు ధ్వజస్తంభం చరిత్ర గలదన్నారు. ధ్వజస్తంభం పైన దీపం వెలిగించేందుకు సొరంగం నుంచి వచ్చేవారన్నారు. గ్రామంలో గల మహాశివాలయం మహిమగల మహా శివుడు ఉన్నారన్నారు. భక్తుల కొంగుబంగారం కోరికలు తీర్చే శివాలయం గ్రామంలో నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతీ మహాశివ రాత్రికి ఐదు రోజులపాటు శివాలయంలో యజ్ఞ కార్యక్రమాలు శివపార్వతుల విగ్ర హాలతో పల్లకి ఊరేగింపు శివరాత్రి రోజున ప్రజల బృందాలతో జాగరణ శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహా శివరాత్రి పర్వదినా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామన్నారు. శివపార్వతుల దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచేకాకుండా మహా రాష్ట్ర నుంచి వేలాదిమంది భక్తులు వస్తారన్నారు. అదేవిధంగా జాతర సందర్భంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి శివపార్వతుల దర్శనం చేసుకోవాలని కోరారు.


భైంసాలో ముస్తాబైన మహాదేవ్ మందిరం

భైంసాలో సుందరంగా ముస్తాబైన శివాలయాలు

● రేపటి నుంచి శివరాత్రి ఉత్సవాలు

భైంసా, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో కిసాన్‌గల్లిలోని మహాదేవ్ మందిరం, పురణాబజార్ ప్రాంతంలోని పాతలేశ్వర్, ఓంకారేశ్వర్ శివాలయాలు ఉత్సవాలకు గాను ముస్తాబయ్యాయి. బుధవారం నుంచి ప్రారంభమ య్యే శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహణ కమిటీ సభ్యులు ఆలయాలను సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ వేడుకలలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఉండేందుకు గాను ఏర్పాట్లు చేపడుతున్నారు.దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఆలయాలకు రంగులు వేసి సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో శోభయమానంగా ఆలంకరించారు. మంగళవారం వేకువ జాము నుంచి మరుసటి రోజు వరకు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను ప్రణాళికబద్ధమైన చర్యలు చేపడుతున్నారు. రాత్రి వేళలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఏర్పాట్లు పూర్తిచేశారు.


భైంసాలో ఉత్సవాల నిర్వహణ కోసం అలంకరించిన శివలింగం


భైంసాలో విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన శివలింగం


ఓల శివాలయం

శివరాత్రికి ముస్తాబైన ఓల శివాలయం

కుంటాల , ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 26న బుధవారం శివరాత్రి పండగను పురష్కరించుకొని మండలంలోని సూర్యాపూర్ రాజరాజేశ్వర స్వామి, ఓల శివాలయాలు ముస్తాబు అయ్యాయి. ఇప్పటికే శివాలయాలకు రంగులను అలంకరించగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించనున్నారు. మండలాల నలు మూలల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి సైతం భక్తులు హాజరవుతారు. శివ రాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని ఈ నెల 27న గురువారం సూర్యాపూర్ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో, 28న శుక్రవారం ఓల శివాలయం ప్రాంగణంలో కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపడతారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు బహుమతులను అందజేయనున్నారు.


ముస్తాబైన ముథోల్ పశుపతినాథ్ శివాలయం


ముథోల్ శివాలయంలో శివలింగం

మహా శివరాత్రికి పశుపతినాథ్ శివాలయం ముస్తాబు

● మొక్కులు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న ఆలయం ● రేపటి నుంచి జాతర ప్రారంభం

ముథోల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లోని అతి పురాతనమైన పశుపతి నాథ్ శివాలయం మహా శివరాత్రికి ముస్తాబైంది. మొక్కిన మొక్కులు తీర్చే ఇలవేల్పుగా విరజిల్లుతుంది. 2007 ఏప్రిల్ మాసంలో 2వ తేదీన తవ్వకాల్లో భారీ శివలింగాలు బయటపడ్డాయి. కాకతీయ కాలం నాటి ఆలయం తవ్వకాల్లో బయటపడిందని ఆలయ మహిమానిత్వం కలదని వయో వృద్ధులు తెలుపుతున్నారు. ఈ ఆలయంలో ప్రతీ సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలతో పాటు జాతర జరుగుతుంది. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ జాతర అంగరంగ వైభవంగా జరుపుతారు. ఈ జాతరకు తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు తరలివస్తారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తులకు నమ్మకం. ప్రతీ సోమవారం ఆయా ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. అలాగే గత 17 సంవత్సరాల నుంచి ఈ ఆలయంలో శివరాత్రి ముందు అఖండ హరినామ సప్తాహం నిర్వహిస్తారు. జాతర ముగింపు రోజు ఈ సప్తాహ ముగుస్తుంది. సప్తాహ ఏడు రోజులు భజన సంకీర్తనలు చేస్తారు. బాసర వచ్చిన భక్తులు ఈ శివాలయం దర్శించు కునేందుకు ముథోల్‌కు వస్తుంటారు.

జాతరకు ఏర్పాట్లు పూర్తి..

మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ఈ నెల 26, 27 తేదీల్లో జాతర జరుగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని చేస్తున్నారు. 2న బుధవారం ఉదయం 6 గంటలకు పంచగవ్య ప్రోక్షణ, లఘున్యాస, పూర్వక ఏకాదశిని, లింగోద్భవ పూజ రుద్రాభిషేకం, అభిషేకం, పూజ, 27న ఉదయం 7 గంటలకు లఘున్యాస రుద్రాభిషేకం, అన్న పూజ, తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే మహా శివరాత్రికి మండలంలోని ఎడ్‌బిడ్, చించాల, రాంటెక్, తరోడా, వెంకటాపూర్, విట్టోలి, తదితర గ్రామాల్లో ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి.


కోరట పెన్‌గంగా నదిలో పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు

పెన్‌గంగా నదిలో పుణ్యస్నానాలు

● మహా శివరాత్రికి ముస్తాబైన కోరటా శివాలయం

జైనథ్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): జైనథ్ ఉమ్మడి మండలంలోని కోరటా గ్రామ పెన్‌గంగా నదిలో ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా తరహాలోనే సోమవారం కోరట గ్రామ సమీపంలో గల పెన్‌గంగా నదిలో పుణ్య స్నానాలు భక్తులు మహిళలు ఆచరించారు. ఈ సందర్భంగా కోరటా ఓం కారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగానికి మహా అభిషేకం నిర్వహించారు. ప్రజలు పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, నలంద కాలేజి ప్రిన్సిపాల్ పున్నారావ్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, నాయకులు కొండ గంగాధర్‌లతో పాటు ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

వాలీబాల్ విజేత.. ఖమ్మం జిల్లా జట్టు


మొదటి బహుమతి అందుకుంటున్న ఖమ్మం జట్టు

బోథ్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పార్డీ గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఆదివారం రాత్రి గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు. పాల్గొన్న ఈ క్రీడా పోటీల్లో మొదటి విజేతగా ఖమ్మం జిల్లా జట్టు గెలుపొందారు. పోటాపోటీగా తాగిన ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన జట్టుకు గ్రామ మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ 25 వేల ఒక 111 రూపాయలు మొదటి బహుమతిగా అందించారు. ద్వితీయ బహుమతి నిర్మల్ జట్టు వారికి 15, 111, మూడవ బహుమతి నందిగామ జట్టుకు 8,111 అందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ అధ్యక్షుడు విజయ్ కుమార్, శంకర్, భూమన్న, మడవి లాలూ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుక ఏదైనా..
సందర్భం ఎటువంటిదైనా
- వివాహ వార్షికోత్సవం
- స్వదేశీ, విదేశీయానం
- లీగల్ ప్రకటనలు
- పదవీ విరమణ
- శ్రద్ధాంజలి
- జన్మదినం
- షష్టిపూర్తి
- జయంతి
- వర్ధంతి
- క్లాసిఫైడ్స్

మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా అతి తక్కువ రేట్లకే శుభాకాంక్షలు తెలియజేయండి

ఆంధ్రజ్యోతి
ప్రకటనల కొరకు సంప్రదించండి
ఆదిలాబాద్: 99854 11291
నిర్మల్ : 80966 77672
యాడ్స్ మేనేజర్ : 99854 11453

శివాలయాన్ని దర్శించుకున్న జడ్పీ మాజీ చైర్మన్

సోన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సోన్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శివాలయాన్ని మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ వి.శోభారాణి సత్యనారాయణ గౌడ్‌లు దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ దేవాలయాన్ని నిర్మించడానికి కారకులైన సదానంద స్వామి వారు, ఇతర ప్రముఖులు దాతలు ముందుకు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సోన్ గ్రామ ప్రజలు, భక్తులందరినీ శోభారాణి సత్యనారాయణ గౌడ్‌లు అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ వి.శోభారాణి సత్యనారాయణ గౌడ్‌ను ఆలయ కమిటీ తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరేష్, శ్రీనివాస్, గంగాధర్, నర్సయ్య, మహిళలు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న శోభారాణి సత్యనారాయణ గౌడ్

వేసవి ఉపశమనం.. ఉపాధికి ఊతం

● కూలర్లపై ఆసక్తి చూపుతున్న ప్రజలు

ఇచ్చోడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండిపోతున్నాయి. వేడితో పాటు ఉక్క పోత మొదలైంది. దాని నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు కూలర్లపై ఆశక్తి చూపుతున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు స్థానికంగా తయారయ్యే వాటి మీద మక్కువ చూపుతున్నారు. ఇచ్చోడ, చుట్టుపక్క మండలాల్లో పలువురు కార్మికులు మహారాష్ట్ర నుంచి వీడి పరికరాలు తీసుకువచ్చి స్థానికంగా అసెంబ్లింగ్ చేసి వాటిని విక్రయిస్తున్నారు. టేబుల్ ఫ్యాన్లకు సైతం గిరాకీ జోరుగా సాగుతోంది. దాదాపు వందల మంది వీటి విక్రయాలు, మరమ్మతుల ద్వారా ఉపాధి పొందుతున్నారు.


ఇచ్చోడలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న కూలర్లు

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

● భాజపా నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

సోన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భాజపా నాయకులు, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మా జీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోన్ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్న బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. వీరిద్దరూ అంకిత భావంతో నిరుద్యోగ యువత, ప్రజా సమస్యలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపే సత్తా ఉన్న నాయకులను, వీరికి మీ అమూల్యమైన ఓటు వేసి విజయం చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల పార్టీ అధ్యక్షుడు మార గంగారెడ్డి, భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం.నరేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ మండల ఎన్నికల ఇన్‌చార్జి సంతోష్, భాజపా నాయకులు గడ్డం నర్సయ్య, ఉదయ్, సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సెక్యూర్డ్ నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (రుణం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను మార్చి 07, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
220005001766	[illegible]
శాఖ పేరు: [illegible]	
380162005486	[illegible]
శాఖ పేరు: [illegible]	
220162001383	నందగిరి నాగరాజు
శాఖ పేరు: [illegible]	
221405000304	[illegible]
శాఖ పేరు: [illegible]	
092062012601	[illegible]
092062015345	[illegible]
శాఖ పేరు: [illegible]	
068205009915	నదిపెల్లి ప్రవీణ్ కుమార్
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362962003687	[illegible]
362905006384	కొంచె రాజ్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్ ఏఎస్ఆర్ నగర్	
477805000046	[illegible]
శాఖ పేరు: [illegible]	
775405000187	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
720405000128	[illegible]
720405000947	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
720305000576	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible] కాలనీ	
434705001110	[illegible]
434762001101	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible] నగర్	
131405003485	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
727405000441	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
236605003237	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
731705000297	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
777905000157	[illegible]
777905000167	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-బర్కత్‌పురా	
112205002385	మా హారూన్ అహ్మద్
శాఖ పేరు: హైదరాబాద్-హబ్సిగూడ	
006905016136	కిషోర్ కుమార్ కుచర్లపాటి
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
630562035113	బూర్గు సతీష్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్-కొత్తగూడ	
176905000758	భరత్ కుమార్ రేసు
శాఖ పేరు: హైదరాబాద్-కూకట్‌పల్లి	
631205034374	[illegible]
631205036782	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-మాదాపూర్	
004005029460	బందారు శ్రీనివాసరావు
శాఖ పేరు: హైదరాబాద్-పద్మారావునగర్	
112305001926	గుమ్మకుల సంజీవ్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-సంతోష్ నగర్	
103505003601	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-శ్రీనగర్ కాలనీ	
068005004455	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-టోలిచౌకి	
112462002529	మహ్మద్ అబ్బాస్ అహ్మద్
శాఖ పేరు: హైదరాబాద్-ఉప్పల్ క్రాస్ రోడ్	
566705000009	[illegible]
శాఖ పేరు: [illegible]	
237362000968	[illegible]
శాఖ పేరు: [illegible], ఆంధ్ర ప్రదేశ్	
351405010175	జాదవ్ పరశురాం
శాఖ పేరు: జగిత్యాల	
280862008573	అడిమేని పరమేశ్వర్
శాఖ పేరు: [illegible]	
069662018122	[illegible]
069662019233	చిత్తాపురం లావణ్య
శాఖ పేరు: [illegible]	
222205000949	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: కొత్తగూడెం	
068562009385	మొహమ్మద్ అఖ్తర్ పాషా
శాఖ పేరు: [illegible]	
286405000299	ధరావత్ [illegible]
286462000545	[illegible]
286405000758	ధరావత్ [illegible]
శాఖ పేరు: మహబూబ్‌నగర్- పాత పాలమూర్	
775605000405	[illegible]
శాఖ పేరు: [illegible]	
069062022654	[illegible]
069062024654	[illegible]
శాఖ పేరు: నిజామాబాద్	
653105007893	[illegible] ప్రవీణ్
653105007894	[illegible] ప్రవీణ్
శాఖ పేరు: పెద్దపల్లి	
068362018650	[illegible]
శాఖ పేరు: కుత్బుల్లాపూర్-కొంపల్లి	
180705002397	[illegible] సంతోష్ కుమార్
శాఖ పేరు: [illegible]	
223405000486	[illegible]
223405000693	[illegible]
శాఖ పేరు: [illegible]	
221562000273	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069105020379	[illegible] సత్యనారాయణ
069105022276	[illegible] సత్యనారాయణ
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363205007218	[illegible]
శాఖ పేరు: [illegible]	
379805008586	[illegible]
379805008643	[illegible]
379805008713	[illegible]
శాఖ పేరు: [illegible]	
131162023970	[illegible]
131162024017	[illegible]
శాఖ పేరు: [illegible]	
628705014983	మనోజ్ కుమార్ పాండే
శాఖ పేరు: బెంగళూరు- [illegible]	
218105002553	[illegible]
శాఖ పేరు: రాయచూరు-శక్తి నగర్	
143005002051	[illegible]

తేది : 25.02.2025
ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, హనుమకొండ, మహబూబాబాద్, నిర్మల్, మెదక్, సిద్దిపేట్, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), భద్రాద్రి (కొత్తగూడెం), వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.5 : కనిష్ఠం 17.8



నేతలకు ప్రతిష్ఠాత్మకం



- ఎంపీ, ఎమ్మెల్యేలకు సవాలుగా ఎమ్మెల్సీ ఎన్నికలు
- బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ఎత్తుకు పై ఎత్తులు
- జిల్లాలో మెజారిటీ ఓట్ల సాధనే లక్ష్యం
- ఓ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడికి సైతం పరీక్ష

నిర్మల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం జరగబోతున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు రోజురోజుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ముఖ్యంగా రెండు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులకు ఈ ఎన్నికలు ఓ పరీక్షగా నిలవబోతున్నాయంటున్నారు. బీజేపీ తరఫున గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ తరఫున కేవలం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాత్రమే పోటీలో ఉన్నారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటూ సాధారణ ఎన్నికల పోటీని తలపిస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బీజేపీకి నలుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుండగా అందులో నుంచి జిల్లాకు చెందిన వారే ఇద్దరు ఎమ్మెల్యేలు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. దీంతో పాటు లోక్‌సభ సభ్యులు కూడా బీజేపీకి చెందిన వారు కావడంతో ఇక ఈ ప్రజా ప్రతినిధులందరికి ఎమ్మెల్సీ ఎన్నిక సవాలుగా నిలుస్తోంది. అధిష్ఠానం వద్ద తన పరపతి పెంచుకోవడమే కాకుండా ప్రజల్లో తమ బలం ఇంకా చెక్కు చెదరలేదన్న సంకేతాలను పంపేందుకే కాకుండా తమ బలాన్ని కూడా మరింత నిరూపించుకునేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో పాటు ఎంపీ నగేష్‌లు భావిస్తున్నారు. దీని కోసం గానూ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గత నాలుగు రోజుల నుంచి నియోజకవర్గంలోనే మకాం వేసి ఇటు గ్రాడ్యుయేట్ అటు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండడమే కాకుండా ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. అలాగే ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సైతం తన నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ మెజారిటీ ఓట్లను సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ సైతం ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు గత పది రోజుల నుంచి నిర్మల్ నియోజకవర్గంతో పాటు ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్‌లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి తమ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. పార్టీలో తన ఇమేజ్‌ను పెంచుకోవడమే కాకుండా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందన్న సంకేతాలను చూపేందుకు శ్రీహరిరావు ప్రయత్నాలు సా గిస్తున్నారు. ఇప్పటికే మండల స్థాయి నుంచి ఆయన పార్టీ కేడర్‌ను ఎమ్మెల్సీ ఎన్నిక దిశగా సిద్ధం చేస్తున్నారు. అలాగే ముథోల్ నియోజకవర్గంలో కూడా మాజీ ఎమ్మె ల్యేలు నారాయణరావు పటేల్, విఠల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్‌లు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

భారీ మెజారిటీ కోసం బీజేపీ యత్నాలు

కాగా బీజేపీ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు నిర్మల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని తీసుకువచ్చేందుకు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి పెద్ద ఎత్తున ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వర్‌రెడ్డి దాదాపు 50 వేలపై చిలుకు ఓట్లతో గెలుపొంది రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. అదే స్థాయిలో ఈ సారి కూడా ఇటు టీచర్ అటు గ్రాడ్యుయేట్‌ల ఓట్లను తమ పార్టీ అభ్యర్థులకు దక్కే విధంగా ఆయన వ్యూహరచన చేస్తున్నారు. దీంతో పాటు ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో కూడా అక్కడి నేతలతో సంప్రదింపులు జరుపుతూ గెలుపు కోసం పావులు కదుపుతున్నారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సైతం తన దైన శైలిలో ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఆత్మీయ సమావేశాలు, అవగాహన సదస్సులు, పార్టీ పరమైన కార్యకర్తల సమావేశాలను నిర్వహిస్తూ తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

కాంగ్రెస్‌లో పెరుగుతున్న పట్టుదల

కాగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి సైతం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుండడంతో ఈ ఎన్నిక డీసీసీ అధ్యక్షునితో పాటు ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలందరికి సవాలుగా మారుతోంది. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా ప్రచారం కల్పిస్తూ గ్రాడ్యుయేట్‌ల మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే శ్రీహరిరావు ఆత్మీయ సమావేశాలు నిర్వహించి మండలాల వారిగా ఎన్నిక సన్నాహక కార్యక్రమాలను పూర్తి చేశారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్‌ల ఓట్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పెద్దమొత్తంలో పోల్ అయ్యేట్లు ఆయన వ్యూహరచన సాగిస్తున్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు సవాల్...

కాంగ్రెస్ పార్టీ తరఫున ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక సవాలుగా మారిందని అంటున్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఆయన ఒక్కరే కావడంతో ఈ వ్యవహారం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఎమ్మెల్యేగా తన నియోజకవర్గంతో పాటు నిర్మల్, ముథోల్, బోథ్, ఆదిలాబాద్ నియోజకవర్గాలపై ఆయన దృష్టి కేంద్రీకరిస్తూ గ్రాడ్యుయేట్‌ల మద్దతును సమీకరించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతలందరికి సీరియస్‌గా ఆదేశాలు జారీ చేయడమే కాకుండా ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి పోలయ్యే ఓట్ల ఆధారంగానే నేతల రాజకీయ భవిష్యత్ కూడా ఆధారపడి ఉంటుందంటూ చేసిన హెచ్చరికలు ప్రస్తుతం ఆ పార్టీ నేతలందరిని ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నాయి. అధిష్ఠానం వద్ద తమ ఇమేజ్‌ను పెంచుకునేందు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా పెద్ద ఎత్తున ప్రచారాన్ని కొనసాగిస్తూ గ్రాడ్యుయేట్‌ల మద్దతును సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు.

అన్నదాతకు

అందుబాటులోకి రానున్న యూరియా

- జిల్లాలో ఉన్న యూరియా కొరతను వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మాజీ మంత్రి ఐకే రెడ్డి
- సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నిర్మల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న యూరియా కొరతపై ప్రభుత్వం అన్నదాతకు తీపి కబురు చెప్పింది. త్వరలోనే అన్నదాతకు కావలసిన యూరియా అందుబాటులోకి రానున్నట్లు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం తెలిపారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితుల్లో నెలకొన్న యూరియా కొరతను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకు 7,000ల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమున్నట్లు మంత్రి తుమ్మలకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. కావలసిన యూరియాను జిల్లాకు కేటాయించాలని మంత్రిని కోరగా తన ప్రతిపాదనపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో జిల్లాలో నెలకొన్న యూరియా కొరతను అధిగమించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జిల్లాకు 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి రానుందని మాజీ మంత్రి పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ గెలుపు కోసం మాజీ మంత్రి ప్రచారం



వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో మాజీ మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వాకింగ్ చేస్తూ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పక్షాన ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వాలా అధ్యక్షుడు నాళం శ్రీనివాస్, అప్పాల రమేష్, ధర్మాజీ రాజేందర్, ముడుసు సత్యనారాయణ, పాకాల రాంచందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా సౌత్ జోన్

వూషూ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 18, 19 తేదీల్లో ఆదిలాబాద్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా సౌత్ జోన్ వూషూ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ జ్ఞాన తేజ తెలిపారు. ఈ పోటీల్లో ఐదు బంగారు పతకాలు, రెండు రజిత పతకాలు, ఎనిమిది కాంస్య పతకాలు సాధించారు. ఈ పతకాలు సాధించిన క్రీడాకారులు త్వరలో తమిళనాడులో నిర్వహించే సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ పోటీల్లో పాల్గొన్నారని ఎస్ఐఎస్ కోచ్ శ్రీరాముల సాయికృష్ణ తెలిపారు. వీరిని జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి సోమవారం రోజు అభినందించారు. వీరితో పాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు తేజేందర్‌సింగ్ భాటియా, శ్రీకాంత్, శివరాజ్ గౌడ్, భూషణ్, మృణాళిని, తదితరులు అభినందించారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన అధికారులు, ప్రతినిధులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 19,107 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందులో 17,141 మంది పట్టభద్రులు, 1,966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఓటరు గుర్తింపు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఓటరు అవగాహన పెంపొందించడానికి ఆర్డీవో కార్యాలయంలో నేడు, రేపు అవగాహన కేంద్రాన్ని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ సంఘాల వారికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పటిష్ఠ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని ఇప్పటి వరకు మొత్తం 38 లక్షల 6 వేల 830 రూపాయల నగదు, 3 లక్షల 3 వేల రూపాయల విలువ గల 827 లీటర్ల మద్యాన్ని, 5 వేల 750 రూపాయల విలువ చేసే నిషేధిత మత్తు పదార్థాలను, పీడీఎస్ బియ్యం, గుట్కా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకల్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్‌రెడ్డి, సిరికొండ రమేష్, గంగ్రత్ రమేష్, హైదర్, మజార్, జగన్‌మోహన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోత) : ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. సోమవారం ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పలు రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిరవహించారు. ఎన్నికల నియమావళి పాటించాలని, ఆటంకాలు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు బ్యాంకులు చేయూతనివ్వాలి

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారతకు బ్యాంకులు చేయూతనందించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్బీఐ ఆదేశం మేరకు నిర్మల్ కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ... మహిళా ఉన్నతి కోసం బ్యాంకులు ఎన్నో సదుపాయాలు కల్పించిందన్నారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల పథకాలపై బ్యాంకులు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు చేయూతనిచ్చేందుకు అనేక పథకాలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు అవి దోహదపడతాయన్నారు. పొదుపు ఆవశ్యకత తెలియజేయాలని కోరారు. బ్యాంకు సహకారంతో మహిళలు వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించాలన్నారు. ఈ నెల 28 వరకు వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. నేడు నిర్వహించే 2కే రన్‌లో యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌గోపాల్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రామారావు, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, వైద్యాధికారి రాజేందర్, క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తగరతి బోర్డు పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో కలుపుకొని 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 6,571 మంది ప్రథమ సంవత్సరం, 6,562 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు. మొత్తం 13,133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5 నుండి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో మొత్తం 47 పరీక్షా కేంద్రాల్లో 9,129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తగరతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డీఈవో పి. రామారావు, డీఎంహెచ్‌వో రాజేందర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు, పోస్ట్ మాస్టర్ వెంకట్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బారి నుంచి కాపాడండి



పట్టణంలో పిచ్చి కుక్కల స్వైర విహారం

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని పలువార్డుల్లో పిచ్చి కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారిని మాజీ కౌన్సిలర్ రఫీక్ అహ్మద్ కోరారు. ఈ మేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. వార్డు నెంబర్ 27, 39లలో ఈ సమస్య ఎక్కువగా ఉందన్నారు. చిన్నపిల్లలు కుక్క కాటుకు గురవుతున్నారని తెలిపారు. గుల్జార్ మార్కెట్‌తో పాటు పట్టణంలోని పలు వీధుల్లో చిన్న పిల్లలు, స్థానికులు కుక్క కాటుకు గురవుతున్నారని తక్షణ చర్యలకు మున్సిపల్ అధికారులను ఆదేశించాలని కోరారు.

పోలీసుల తనిఖీలో

రూ.18 లక్షల నగదు పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ రాజేష్ మీనా

సోన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోమవారం రోజు గంజాల్ టోల్ ప్లాజా వద్ద 18 లక్షల నగదును పట్టుకున్నట్లు ఏఎస్పీ రాజేష్ మీనా తెలిపారు. సోన్ మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా వద్ద ఎస్సై కే. గోపి సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న 18 లోల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. అనంతరం సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి

వివాహిత ఆత్మహత్య



మృతురాలి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

కడెం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. కడెం ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి వివరాల ప్రకారం గంగాపూర్ పరిధిలోని దేవునిగూడెం గ్రామానికి చెందిన పెంద్రం రాజేశ్వరికి తన భర్తతో చిన్నపాటి వాగ్వాదం జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. కుటుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కడెం ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : నటరాజ్ మిల్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంద్రానగర్, శాస్త్రినగర్, చైన్‌గేట్, మార్కెట్ ప్రాంతాల్లో ఈ అంతరాయం ఉంటుందన్నారు.

దివ్యాంగులకు బస్ పాస్‌ల అందజేత

సోన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో అర్హులైన 20 మంది దివ్యాంగులకు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాల మేరకు 50 శాతం రాయితీతో కూడిన బస్ పాస్‌లను ఆర్టీసీ బస్ పాస్ ఇన్‌చార్జీ ఎస్. రమేష్ అందజేశారు.

పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాల అందజేత

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 11వ విడతలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు సోమవారం ఎస్పీ జానకి షర్మిల ప్రశంసా పత్రాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 66 మంది బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ పూర్తిచేసినట్లు వివరించారు. జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ నిర్వహించామని స్పష్టం చేశారు. పలువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేందర్‌రెడ్డి, సీడీపీవో నాగలక్ష్మి, సీడబ్ల్యూసీ చైర్మన్ రాజలింగు, లేబర్ ఆఫీసర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం అయ్యేందుకే కార్డన్‌సెర్చ్

- సోన్ సీఐ నవీన్‌కుమార్



పట్టుకున్న వాహనాలతో సీఐ నవీన్‌కుమార్, ఎస్సైలు

మామడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ప్రజలతో పోలీసులు మమేకం అయ్యేందుకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని సోన్ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నల్దుర్తి, వెంకటాపూర్ గ్రామంలో ఎస్సైలు 50 మంది పోలీస్ సిబ్బందితో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో 80కి పైగా వాహనాలకు జరిమానా విధించారు. పెండింగ్ చాలన్ రికవరీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరస్థులు అధికంగా ఉన్నారని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఓటీపీ కానీ ఎటువంటి ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ తెలియని వారికి చేయకుండా ఉండాలని కోరారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పక వాడాలని ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. యువత మద్యం, మత్తుకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యం వైపు వెళ్లాలని, భక్తి భావనలతో ఉండాలని కోరారు. గ్రామంలో గుడుంబా రహిత గ్రామంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామడ ఎస్సై సందీప్, లక్ష్మణచాంద, ఎస్సైలు సుమలత, సోన్ సీఐ గోపి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ముందస్తు ప్రవేశాలు కల్పిస్తూ అధికఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి వి. మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం డీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

